సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

పాఠశాలల ఎత్తివేత దిశగా చర్యలు

• తెరపైకి మోడల్ ప్రాథమిక పాఠశాలలు • గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్య దూరం • పెరగనున్న విద్యార్థుల డ్రాపౌట్స్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిఒ నెంబర్ 117ను రద్దు చేసి ప్రభుత్వపాఠశాల విద్యను బలోపేతం చేస్తామని ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రకటించారు. వాస్తవానికి జిఒ నంబర్ 117ను రద్దు చేసినప్పటికీ గత ప్రభుత్వ విధానాలనే దొడ్డిదారిన కూటమి ప్రభుత్వం అవలంబిస్తుంది. ఈ ప్రభుత్వం కూడా ప్రాథమిక పాఠశాలలను ఎత్తివేసే దిశగా చర్యలు చేపట్టింది. కొత్తగా ప్రతి గ్రామానికి ఓ మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు పేరుతో మరోవైపున ప్రాథమిక పాఠశాల విద్యను నాశనం చేసే విధంగా చర్యలు చేపట్టింది. ఇటీవల రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాంతీయ విద్యా సదస్సును నిర్వహించారు. పాఠశాలల విలీన చర్యలపై విస్తృతంగా విద్యాశాఖ అధికారులతో చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో 3,4,5 తరగతులను వేరుచేసి పక్కన ఉన్న ఉన్నత పాఠశాలలకు విలీనం చేసింది. దాదాపుగా రెండు మూడు కిలోమీటర్ల పైగా ఉన్న ఉన్నత పాఠశాలలో అనేక మంది విద్యార్థులను అక్కడికి తరలించారు. అంత దూరం విద్యార్థులను పంపించలేక తల్లిదండ్రులు పాఠశాలకు పంపడం లేదు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఓ మాడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుచేసి అందులో ఐదుగురు టీచర్లు ఉండేలా చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వం జారీచేసిన జీవనంబర్ 117 ప్రకారం ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన వారిని వెనక్కి తీసుకొని వెళ్తున్నారు.

ఇష్టానుసారంగా చేస్తున్న విద్యాశాఖ

జిల్లాలో పాఠశాలల విలీనానికి సంబంధించి విద్యాశాఖ అధికారులు చేపట్టిన చర్యల పట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రెండు మూడు కిలోమీటర్లు పైగా ఉన్న పాఠశాలలను కూడా తరలిస్తున్నారు. అనేక గ్రామీణ ప్రాంతాల్లోని దళిత కాలనీలో ఉన్న పాఠశాలల ఎక్కువ సంఖ్యలో మోడల్ ప్రాథమిక పాఠశాలలో విలీనం అవుతున్నాయి. ఈ చర్యల వల్ల ఆ వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థినులను పాఠశాలలకు పంపించడం కూడా తల్లిదండ్రులు ఆలోచిస్తారు. ఉర్దూ పాఠశాలలో అయితే ఏకంగా ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఉర్దూ పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది. పాఠశాల విలీనానికి సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉందని ఆ సంఘాల నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడున్న ప్రాథమిక పాఠశాలలో యధావిధిగా ఉంచి వాటిని మరింత బలోపేతం చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను విన్నవించుకుంటున్నారు.

పాఠశాలలను యధావిధిగా ఉంచాలి

- యుఆర్.ఎ.రవికుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల విలీన ప్రక్రియలో పాఠశాలలను కుదించడం తగదు. గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలను యధావిధిగా ఉంచి వాటిని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకోవాలి.

పాఠశాలలను మరింత బలోపేతం చేస్తాం

- డిఇఒ ఎస్.శామ్యూల్ పాల్

ప్రతి గ్రామంలో ఓ మోడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యను అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. పాఠశాల విద్యా వ్యవస్థ మరింత బలోపేతం చేస్తున్నాం. విద్యార్థులకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా మెరుగైన విద్యాబోధనకు చర్యలు తీసుకుంటున్నాం.

మిర్చి రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మిర్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్‌జిఒస్ భవనంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతుల జిల్లా సదస్సు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి రైతుల గురించి పట్టించుకోక పోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మిరప రైతులను ఆదుకోకుండా కాలయాపన చేయడం మంచిది కాదని తెలిపారు. మిరప ధరలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని, దీని వల్ల రైతులు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. మిరప పంటకు గిట్టుబాటు ధరలు అందించాలని కోరారు. బ్యాడిగ మిరపకు రూ.50 వేలు ఇవ్వాలని, మిగతా రకాలకు క్వింటాకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడారు. ఈ ఏడాది వాతావరణం వల్ల కలిగిన నష్టం మిరప పంటను దెబ్బ తీసిందన్నారు. దిగుబడి తగ్గడమే కాకుండా నాసిరకం కాయలు వచ్చాయన్నారు. క్వింటాకు కనీసం రూ.2 వేలు కూడా ధర రావడం లేదని, పంట నష్టపరిహారం ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మిరప రైతులు పంట రుణాలను మాఫీ చేయాలని, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు అయ్యప్ప, వెంకటేశ్వర్లు, బాష, ఈరన్న, మనోహర్, ఈరన్న పాల్గొన్నారు.

ఆధార్ బ్యాంకు వివరాలు షేర్ చేయకూడదు

- జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సెల్ ఫోన్స్‌కు వచ్చే ఒటిపిని, ఆధార్, బ్యాంకు వివరాలను అపరిచిత వ్యక్తులకు షేర్ చేయకూడదని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం సునయన ఆడిటోరియంలో సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా ఆధ్వర్యంలో పిపిటి ద్వారా సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రీవెన్స్‌కు హాజరైన అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీ పంపడం ఎన్నడూ చేయకూడదన్నారు. ఎల్ఐసి డిఎం, అధికారులు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ మోసాలు, డేటాలీక్‌లు, హ్యాకింగ్ వంటి ముప్పులు తీవ్రమవుతున్నాయన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని 10,11 వార్డుల సచివాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు జయమ్మ, అబ్దుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరంలో చాలా మందికి ఇల్లు లేక బాడుగలు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు ప్రతి పేదవానికి ఇండ్ల స్థలాలుఇవ్వాలని ప్రకటించడం అభినందనీయం. ప్రతి పేదవానికి ప్రభుత్వం రెండు సెంట్లు స్థలం ఇచ్చి సిమెంటు, ఇసుక ,కడ్డీలు, కిటికీలో ప్రభుత్వం సరఫరా చేసి ఇల్లు నిర్మించాలన్నారు. కర్నూలు సమీపంలోనే పేదలకు ఇల్లు ఇస్తే ఇల్లు కట్టుకోవడానికి సౌకర్యం కలుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు ఇచ్చారని, దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో కొండ ప్రాంతంలో చూపియడం వల్ల పేదలకు రాను పోను ఖర్చులు ఎక్కువయ్యాయన్నారు. కొండ ప్రాంతంలో మౌలిక వసతులులేక ఇల్లు కట్టుకో లేక ఆశలు వదులు కున్నారన్నారు. ఇప్పుడైనా టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవా లని, ఇళ్ల స్థలాలను పట్టణ సమీపంలో (దగ్గర్లో) ఇవ్వాలని, కూటమి అధికారులు వచ్చిన వెంటనే వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని తగ్గించలేదని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చేయలేదన్నారు. రైతులకు రైతు భరోసా కింద ప్రతి సంవత్సరానికి రూ.20, 000 ఇంతవరకు పూర్తిగా అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన హామీల అమలు చేయాలని లేకపోతే సిపిఎంగా పెద్ద ఎత్తున రాష్ట్రమంతా ప్రజలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం కార్యకర్తలు ఎండి మూసా, మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్లా, ఆకాష్, మన్యంబాష, జాకీర్, బద్రునిస పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

పేదలకు ఇచ్చిన ప్లాట్లకు నెంబర్లు వేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నన్నూరు గ్రామంలో నిరుపేదలకు ఇచ్చిన ప్లాట్లకు సంబంధించిన స్థలాలకు నెంబర్లు వెంటనే వేయాలని సిపిఎం ఓర్వకల్ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను బి నాగన్నతో పాటు స్థానిక నాయకులు ఎస్.మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామస్వామి పత్రం అందజేశారు. బి.నాగన్న మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ముందు నన్నూరు గ్రామంలోని బడుగు బలహీన వర్గాలు పేదలు ఇంటి స్థలాల కొరకు అప్పుడు ఉన్న మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇవ్వగా వారిని పేదలుగా గుర్తించి 1338/ఎ/ 2 సర్వే నంబర్ లో లేఅవుట్ వేసి రోడ్లు నెంబర్ రాళ్ళు పాతి అర్హులకు పట్టాలు మంజూరు చేశారన్నారు. ప్లాట్లకు నంబర్లు వేయకుండా ఉండడంతో ఏ ప్లాట్ ఎవరికి వస్తుంది అనే విషయం తెలియక ప్రజలు ఆందోళన చేందుతున్నారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని ప్లాట్లకు నెంబర్లు వేయించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందించి ఆర్‌డిఒతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. శ్రీనివాసులు, హుస్సేన్, రాజు, మదిలేటి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ పంపిణీ

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్,ఆర్‌బిఎస్‌కె పిఒ డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

విద్యార్థులు చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మినిస్ట్రీ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. గురుకుల పాఠశాలలో 5వతరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. గురుకుల పాఠశాల కోఆర్డినేటర్ డా.శ్రీదేవి, డిఎస్‌డిఒ భూపతిరావు, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుపాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా హెచ్చరించారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి లాగిన్‌లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడడం లో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు లాగిన్‌ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. డిఎస్‌డిఒ, సి.బెళగల్ తహశీల్దార్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపిడిఒల లాగిన్‌లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్‌లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. జెసి డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఒ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య పాల్గొన్నారు.

పిల్లలకు మాత్రలు వేస్తున్న కలెక్టర్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

మాట్లాడుతున్న సిహెచ్ సి సూపరిన్‌టెన్‌డెంట్ బాలచంద్రారెడ్డి

స్టెమీ చికిత్సతో గుండెకు భరోసా

అందుబాటులో టేనెక్టే ప్లస్ ఇంజక్షన్

వెల్దుర్తి సిహెచ్ సి సూపరిన్‌టెన్‌డెంట్ బాలచంద్రారెడ్డి

ప్రజాశక్తి-వెల్దుర్తి

స్టెమీ చికిత్సతో గుండెకు భరోసా కల్పిస్తుందని గుండె జబ్బుల మరణాలను అరికట్టవచ్చని వెల్దుర్తి సిహెచ్‌సి సూపరిన్‌టెన్‌డెంట్ బాలచంద్రారెడ్డి అన్నారు. సోమవారం సిహెచ్‌సిలో ప్రజలకు స్టెమి చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే చాలామంది గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని నివారించడానికి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చాతినొప్పి, ఎడమ భుజం లాగటం, ఆయాసం ఉండటం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రావాలని రోగిని పరీక్షించి ఇసిజి పరీక్షలు నిర్వహించి మొదటి గంటలోపు టేనెక్టేప్లస్ ఇంజక్షన్ చేసి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చన్నారు. రూ.45 వేల విలువ చేసే టేనెక్టే ప్లస్ ఇంజక్షన్ మన ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సాహితి ఆధ్వర్యంలో సహజ ప్రసవం సిజేరియన్ గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ సిజేరియన్ వలన ఎక్కువ రక్తాన్ని కోల్పోతారని, ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి ప్రతి నెల రక్తపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పరీక్షల వల్ల సహజప్రసవం అయ్యేవిధంగా జాగ్రత్తలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, జనరల్ డాక్టర్ చిన్న రంగస్వామి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సి బెళగల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-సి బెళగల్

సిబెళగల్ లోని హైస్కూలులో ఎంపిడిఒ రాణేమ్మ జాతీయ నులిపురుగులు దినోత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలో తినే ఆహారం వలన గాని, కలుషిత నీటివలన గాని నులిపురుగులు వస్తుంటాయని ప్రాణంతకం కాదని వైద్యులు అందించే మందులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, ప్రైవేట్ స్కూళ్ళల్లో ప్రతి విద్యార్థికి మందులు అందించి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఇళ్లస్థలాల కోసం సచివాలయాల ఎదుట ధర్నా

అర్హులందరికీ 2 సెంట్ల స్థలమివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్, పివి.నరసింహారావు నగర్, గూడెం, ఇల్లూరు నగర్‌లలోని ఇల్లు లేని పేదలు ఇంటి స్థలాలు ఇవ్వాలని 113వ సచివాలయం ఎదుట సిపిఎం వార్డు కార్యదర్శి వి.శంకర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు, జిల్లా కమిటీ సభ్యులు వై.నగేష్, వార్డునాయకులు ఎస్.లాల్ మహ్మద్, మహిళా శాఖ కార్యదర్శి ఎం.కుమారి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇల్లు లేని పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇస్తామని ప్రకటన చేయడాన్ని సిపిఎం స్వాగతిస్తుందన్నారు. చేసిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రకటన చేయడంతో ఇల్లు లేని పేదలందరూ ఎంతో ఆశతో ఉన్నారని ప్రభుత్వం వెంటనే పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇస్తామని చేసిన ప్రకటనను అమలు చేయాలన్నారు. ధర్నా అనంతరం ఇళ్ల స్థలాలు లేని పేదలందరూ వ్యక్తిగత అర్జీలను సచివాలయ అడ్మిన్ మంజులకు ఇచ్చారు. నాయకులు మద్దిలేటి, చిన్న హుస్సేన్, దస్తగిరి, సావిత్రమ్మ, సుబ్బమ్మ, ప్రజా సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

113వ సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు , స్థానికులు

బండి మెట్టలోని అర్హులకు ఇళ్లస్థలాలివ్వాలి

కర్నూలు నగరంలోని మూడవ వార్డు పరిధిలోని బండిమెట్టవీధి ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా పేదలు నివసిస్తున్నారని వారు అనేకమార్లు ఇళ్ల స్థలాల కోసం అప్లయ్ చేసినప్పటికీ రాలేదని కనీసం నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలు అలాగే ఇల్లు కట్టుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఎ.సుభాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డి పార్వతయ్య నాయకత్వంలో సచివాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ నిరుపేదలైన బండి మెట్ట వాసులకు తక్షణమే ఇళ్లస్థలాలు మంజూరు చేసి వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నిసార్‌బాష, అస్లాంబాష, అంజాద్, శ్రీనివాసులు, రాజు, మద్దిలేటి, నాగేంద్ర, వీరేష్, నూర్జహాన్, రేష్మ, హుస్సేన్, బి భీమమ్మ, ఎల్లమ్మ ,శ్రీదేవి పాల్గొన్నారు

సచివాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న సుభాన్, పార్వతయ్య

అధికారం కోల్పోయి వైసిపి గగ్గోలు

టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ భాధ్యతలు చేపట్టిన తర్వాత అన్యాయం జరిగిపోతుందంటూ వైసిపి వారిని జగన్మోహన్‌రెడ్డి రోడ్లపై దొర్లే కార్యక్రమాలను చేయిస్తున్నారని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర మొత్తాన్ని అస్తవ్యస్తంగా మార్చివేసి, ఆర్థికంగా దివాలాతీయించారని, పదవి లేదని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జగన్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని సరిదిద్దుకుంటూ ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వ సహకారంతో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నారన్నారు. వైసిపి వారు మాత్రం రైతులు, విద్యార్థులకు అన్యాయం జరిగిందంటూ జగన్ తన వైసిపి వారిని రోడ్లపైకి పంపించి పొర్లుదండాలు చేసే కార్యక్రమాలు చేయిస్తున్నారన్నారు. దీనిని చూసి ప్రజలు జగన్ ను ఈసడించుకుంటున్నారని అన్నారు. వెనుకబడిన కర్నూలు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని, ముఖ్యంగా జిల్లాలోని పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాలను అభివృద్ధివైపు తీసుకొని వెళ్లేందుకు షోలార్ విద్యుత్, పత్తికొండలో జ్యూష్ ఫ్యాక్టరీ, ఆర్‌డిఎస్ రైట్ కెనాల్, వేదవతి వంటి వాటి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రికి విన్నవించేందుకు ఉమ్మడి జిల్లా నాయకులు ముందుకు రావాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కర్నూలుతోపాటు ఇతర ప్రాంతాలకు సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం అవుతుందని, అందువల్ల ఈ విషయంలో ముఖ్యమంత్రితో ఎలాగైనా సాధించుకునేందుకు కృషిచేస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే కొన్నింటిని అమలు పర్చారని, మే నెలలో అమ్మకు వందనం, రైతులకు తోడ్పాటు అందించనున్నారని తెలిపారు. జగన్ హయాంలో ఇసుక బంగారంకంటే ఎక్కువ రేటుండేదని, ప్రస్తుతం ఇసుక సామాన్యునికి అందుబాటులోకి తెచ్చారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అరాచకాలు, దౌర్జన్యాలు, లేవనీ, లా అండ్ అర్డర్ అదుపులో ఉందని అన్నారు. కూటమికి అధికారాన్ని అందించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబనాయుడు, నారాలోకేష్ అనుక్షణం ప్రజల కోసం పాటుపడుతున్నారన్నారు. వైసిపి పదవులు కొల్పోయి నిరాశ, నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని గురించి పట్టించుకోవద్దని తెలిపారు. చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాకు హైకోర్టు బెంచ్ ఇచ్చారని గుర్తుచేశారు. త్వరలో ఈ ప్రక్రియ పూర్తి కానున్నదని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మంత్రి టిజి. భరత్ ఎంతో శ్రమిస్తు న్నారన్నారు. రానున్న మూడేళ్లలో కర్నూలు జిల్లా రూపురేఖలు మారనున్నాయన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, ఆదోని నాయకులు కె. ఉమాపతినాయుడు, పత్తికొండ. జె.పుల్లయ్య, బేతం క్రిష్ణుడు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి-పత్తికొండ

హాస్పిటల్ వద్ద అన్నం వడ్డిస్తున్న టిడిపి నాయకులు

పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 9న స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్ ఆదేశాలు మేరకు అన్నదానం చేస్తున్నట్లు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, టిడిపి ఆఫీస్ ఇంచార్జ్ హరినాథ్ గౌడ్ అన్నారు. సోమవారం సుదూర ప్రాంతాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలకు డాక్టర్ కల్పన అన్నం వడ్డించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ,గర్భిణీ స్త్రీలు, రోగులు భోజన సదుపాయం కావాలంటే పట్టణంలోకి రెండు కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉందని, ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే కెఇ. శ్యాం కుమార్ భోజన సదుపాయం ఏర్పాటు చేశారన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు రోగులకు అన్నం పెట్టడం చాలా గొప్ప కార్యక్రమని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు రోగుల బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కల్పన, సురేంద్ర, తిక్కరమేష్, చిన్నా, బాబా, పాల్గొన్నారు.

చిరు ధాన్యాలలో సంపూర్ణ పోషకాలు

సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ వై శౌరీలు రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేర్చుకోవడం ద్వారా మానవ శరీరానికి అవసరమైన సంపూర్ణ పోషకాలు అందుతాయని సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ వై.శౌరీలు రెడ్డి అన్నారు. సోమవారం కళాశాలలో లైఫ్ సైన్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో మిల్లెట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మిల్లెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్లు ఆకట్టుకున్నాయి. మిల్లెట్లతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలతో పాటు మిల్లెట్ల దోశ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శాంత మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు. వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మిల్లెట్ల వినియోగంపై యువతలో అవగాహన పెరుగుతుందని, ఇది ఆరోగ్యానికి మన సాంప్రదాయ రుచిని అందించే ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సివి సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మిల్లెట్ ఫెస్ట్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. సోమవారం డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సర్వే నెంబర్ 90ఎ/బిలో 0.73 సెంట్ల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించిందని, ప్రస్తుతం ఆ భూమి హద్దు రాళ్లు సరిగ్గా లేనందువల్ల సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన రంగన్న కోరారు. ఆదోని పట్టణంలో వీధిలైట్లు సరిగ్గా వెలగడం లేదని, రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవడం ద్వారా దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని, సమస్యను పరిష్కరించాలని పట్టణానికి చెందిన 19వ వార్డు శ్రీనివాసాచారి తెలిపారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్‌పిఒ నూర్జహాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఇఒ వెంకటరమణారెడ్డి, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

సామూహిక వివాహాల రూపకర్త

చంద్రశేఖర స్వామి మృతి

- పలువురు నాయకుల నివాళి

ప్రజాశక్తి - కౌతాళం

నివాళులర్పిస్తున్న ప్రదీప్ రెడ్డి

పశ్చిమ ప్రాంత గ్రామాల్లో ఉన్న నిరుపేదల కోసం ప్రతేడాది సామూహిక వివాహాలు నిర్వహించే చంద్రశేఖర స్వామి సోమవారం మృతి చెందారు. కౌతాళం మండలం ఉప్పరహాళ్ గ్రామంలో కనకప్ప తాత మఠం పీఠాధిపతి చంద్రశేఖర స్వామి (70) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈయన ప్రతేడాది బసవ జయంతి రోజున సుమారు 20 నుంచి 40 పేద జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించేవారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకుని గ్రామస్తులు శోకసంద్రంలో మునిగారు.

నాయకుల నివాళి : మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి శ్రీకనకప్ప తాత మఠం చేరుకొని చంద్రశేఖర స్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి జిల్లా కార్యదర్శి ఏకం రెడ్డి పాల్గొన్నారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి చంద్రశేఖర్ స్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభ సందర్భంగా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం వారు మాట్లాడారు. 'చదువు-పోరాడు' నినాదంతో విద్యార్థులను ఐక్యం చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందుందని తెలిపారు. ప్రస్తుత విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అనంతరం పట్టణ కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా శశిధర్, కార్యదర్శిగా గౌస్, ఉపాధ్యక్షులుగా సురేంద్ర, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా వెంకట్, చిరు, ఉమాకాంత్, కమిటీ సభ్యులుగా 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... పట్టణంలో డిగ్రీ కళాశాల భవనం నిర్మించే వరకు, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు శివ, నరసింహ, సంజయ్, కిరణ్ పాల్గొన్నారు.

ఈరన్న సన్నిధిలో మంజునాథ్

- స్వాగతం పలికిన ఆలయ అధికారులు, పూజారులు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద నరసింహ (ఈరన్న) స్వామిని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలతో సన్మానించారు. జనసేన కౌతాళం, పెద్దకడబూరు మండల నాయకులు రామాంజనేయులు, గణేష్, నాయకులు రాజు, అబ్దుల్, ఖాదర్, ఈరన్న, రాంప్రసాద్, ఆలం, బాష, సాయిబన్న, రామాంజి, హుసేని, మహ్మద్, టిడిపి యువ నాయకులు ఎరిగేరి శ్రీరాములు పాల్గొన్నారు.

శ్మశాన వాటికపై రగులుతున్న రగడ

- కలెక్టర్, సబ్ కలెక్టర్ల చెంతకు చేరిన వైనం - పోటాపోటీగా ఇరువర్గాల ఫిర్యాదులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో నెలకొన్న శ్మశాన వాటిక సమస్య కలెక్టర్, సబ్ కలెక్టర్ చెంతకు చేరింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా చెట్నిహళ్లి గ్రామానికి చెందిన బీసీలు గ్రామ సమస్యను పరిష్కరించాలని కర్నూలు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి కలెక్టరేట్‌లో జెసి డాక్టర్ బి.నవ్యకు వినతి పత్రం అందజేశారు. జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఎస్సీలు నివాసం ఉంటున్న చోట శ్మశాన వాటికను రద్దు చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 113, 114లో గత కొన్నేళ్లుగా మృతి చెందిన వారిని ఖననం చేస్తున్నామని, రెవెన్యూ రికార్డుల ఆధారంగా కూడా ఇక్కడే ఉందని గ్రామ నాయకులు చేపల నాగేష్, మేకల మల్లేష్, నాగరాజు, సర్పంచి అంజిని, ఉప సర్పంచి వీరనాగప్ప, ఎంపిటిసి రామాంజనేయులు, మాజీ సర్పంచులు వెంకటేష్, అల్లింగప్ప, తిక్కస్వామి, మల్లికార్జున తెలిపారు. విఆర్‌ఒలకు కూడా ఈ విషయం తెలుసని, గుండెపోటుతో మృతి చెందిన మాల బుడ్డన్నను కూడా ఆదివారం విఆర్ఒ భీమయ్య, ఎస్ఐ శివాంజులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య పూడ్చినట్లు చెప్పారు. బీసీ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా శ్మశాన వాటికను సర్వే 125, 126ను కేటాయించారని, అక్కడ మృతదేహాలను పూడ్చకుండా ఎస్సీలు నివాసం ఉంటున్న చోట పూడ్చడం ఏమిటని జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, కార్యదర్శి రత్నం తెలిపారు. సమస్య పరిష్కారానికి అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వేచి చూడాలి.

కర్నూలులో జెసికి ఫిర్యాదు చేస్తున్న బీసీలు

ఆదోనిలో సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

'నారాయణ' గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా.. ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాము, విజయ్ కుమార్ మాట్లాడారు. ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ.. డబ్బులు ఇవ్వని విద్యార్థులకు రికార్డులపై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రాక్టికల్స్‌లో మార్కులు తక్కువ వేయిస్తానని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ.. రికార్డులు రాయకపోయినా డబ్బులు ఇచ్చిన విద్యార్థులకు గతేడాది రికార్డులు ఇచ్చి ప్రాక్టికల్స్ చేయిస్తున్నారని చెప్పారు. అలాగే గతేడాది పరీక్షల సమయంలో కేంద్రంలో తెలిసిన టీచర్లు పడతారని విద్యార్థులకు చెప్పి, కాపీలు అందిస్తానని విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. అర్హత లేకున్నా ఫేక్ సర్టిఫికెట్లతో వైస్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్నారని అన్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, సాయి, వినోద్ పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు

అంధుల సంకల్ప బలం గట్టిది

- సామాజిక వేత్త మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అంధుల సంకల్ప బలం గట్టిదని సామాజిక వేత్త మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు పేర్కొన్నారు. సోమవారం అంధుల జెఎసి నాయకులు మారెప్ప, వీరేష్‌లు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజును అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విజయవాడలోని బసవ పున్నయ్య ఆడిటోరియంలో రాష్ట్ర అంధుల ఉద్యోగ సంఘాల మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆల్ఫ్రెడ్ రాజు హాజరయ్యారని చెప్పారు. రాబోయే రోజుల్లో వికలాంగుల సామాజిక, సంక్షేమాభివృద్ధికి చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొంటామని ఆల్ఫ్రెడ్ రాజు తెలిపారు. వికలాంగుల సంక్షేమ, సాధికారత కోసం ఆల్ఫ్రెడ్ రాజు చేపడుతున్న కార్యక్రమాలు హర్షించదగినవని, ఆయనను ఘనంగా సన్మానించారు.

'ఆదర్శ' విద్యార్థులకు ఐటి ప్రాక్టికల్ అసెస్‌మెంట్

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఐటి ప్రాక్టికల్ అసెస్‌మెంట్‌లో భాగంగా కంప్యూటర్ శిక్షణ పొంది పరిజ్ఞానం ఉన్న వారికి సులువుగా జాబ్ వస్తుందని ఆదర్శ పాఠశాల ఐటి అధ్యాపకులు ప్రకాష్ తెలిపారు. సోమవారం స్థానిక ఆలూరు ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ప్రాక్టికల్స్, వైవా నిర్వహించారు. ఈ ఎగ్జామ్‌కు నోయిడా నుంచి వచ్చిన అసెస్‌మెంట్ అధికారి విజయ్ కుమార్ ఐటి పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవరావు మాట్లాడుతూ... కంప్యూటర్ ప్రావీణ్యం ఉంటే ఉద్యోగాలు బాగా సంపాదించుకోవచ్చని, తమ పాఠశాల విద్యార్థులకు 9 నుంచి 12వ తరగతి వరకు ఒకేషనల్ కోర్సు, కంప్యూటర్ స్కిల్స్ నేర్పిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రాక్టికల్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

వైభవంగా కౌలుట్ల చెన్నకేశవ స్వామి కల్యాణం

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీకౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో కల్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామి, శ్రీదేవి, భూదేవి కల్యాణం తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

తెర్నేకల్లులో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన రైతు బిత్తర నడిపి మాదన్న ఎద్దుల బండి, పశువుల పాక, పశుగ్రాసం, వ్యవసాయ సామగ్రి కాలి బూడిదయ్యాయని గ్రామస్తులు, బాధిత రైతు తెలిపారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమయ్యాయి. పత్తికొండ అగ్నిమాపక కేంద్రానికి ఫిర్యాదు చేయడంతో ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది. అప్పటికే బాధిత రైతుకు సుమారు రూ.లక్ష దాకా నష్టం వాటిల్లినట్టు తెలిపారు.

నోటరీ సేవ విస్తరించాలి

- కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్

ప్రజాశక్తి - ఆదోని

నోటరీగా సేవలు విస్తరించి అందుబాటులో ఉండి సీనియర్ న్యాయవాది కెజి.వెంకటేష్ సేవలు అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం రైల్వే స్టేషన్ రోడ్డులో గల రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో కెజి.వెంకటేష్ ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవి శెట్టి ప్రకాష్ మాట్లాడారు. పేదలకు తక్కువ ఫీజుతో నోటరీ సేవలు అందించాలని కోరారు. అందరితో స్నేహభావంగా కలిసిమెలిసి ఉండే సీనియర్ న్యాయవాది వెంకటేష్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారన్న నమ్మకం ఉందని వ్యాపారవేత్త షఫీ తెలిపారు. కార్యాలయానికి వచ్చిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఆరుబయట చెత్త వేస్తే జరిమానా

- మున్సిపల్ కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో రోడ్లు, ఆరు బయట చెత్తాచెదారం వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ ప్రజలను హెచ్చరించారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డస్ట్ బిన్లను ఉపయోగిస్తూ ఇళ్ల వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాలు ప్రబలుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్యోగులకు సూచించారు.

సూచనలు చేస్తున్న కమిషనర్

అన్న క్యాంటీన్ తనిఖీ : అన్న క్యాంటీన్‌లో మెనూ ప్రకారమే వడ్డించాలని కమిషనర్ కృష్ణ తెలిపారు. ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. రోజువారీ మెనూలోని పదార్థాలను నాణ్యతగా ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. సందర్శకులు తాగడానికి మినరల్ వాటర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

నూతన గృహం ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో వైసిపి కార్యకర్తలు ఉప్పర హనుమంతు, రాఘవేంద్ర (నాగేంద్ర)లు నిర్మించిన నూతన గృహాన్ని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి ప్రారంభించారు. ఇంటి యజమానుల ఆహ్వానం మేరకు సోమవారం నూతన గృహం వద్దకు చేరుకున్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాల వేసి సన్మానించారు. ఆయన ఇంటిని రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. అనంతరం వారి ఆతిథ్యం స్వీకరించారు. పెట్రోల్ బంక్ శీను, రచ్చుమర్రి వెంకోబు ఉన్నారు.

'అబాకస్'లో రాష్ట్రస్థాయి బహుమతి

ప్రజాశక్తి - దేవనకొండ

రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో జరిగిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పరీక్షలో ఎఫ్‌ఆర్ హైస్కూల్ విద్యార్థి జి.ఫణీంద్ర రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుపొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు బి.ఉచ్చీరప్ప తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. సామాన్య గణితంలో లెంగ్తి పద్ధతిలో గణితం చేసే విధానం నేడు ఉందని తెలిపారు. అలాంటిది వేదిక్ మ్యాథ్స్ ద్వారా సులువైన పద్ధతిలో గణితాన్ని అతి తక్కువ సమయంలో చేసే విధానం విద్యార్థులకు పాఠశాలలో నేర్పుతున్నామని చెప్పారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీ పరీక్షల్లో పాఠశాలల నుంచి రూప, ప్రశాంత్, ఫణీంద్ర గెలుపొందారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో వెలమకూర్ గ్రామానికి చెందిన విద్యార్థి జి.ఫణీంద్ర రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించినట్లు చెప్పారు. ఫణీంద్రకు రూ.1,116, అలాగే జిల్లాస్థాయిలో గెలుపొందిన రూపకు రూ.516, ప్రశాంత్‌కు రూ.516 క్యాష్ ప్రైస్ అవార్డులు ఎఫ్‌ఆర్ హైస్కూల్ యాజమాన్యం అందజేసినట్లు తెలిపారు.

బహుమతి అందుకుంటున్న ఫణీంద్ర

ఆరోగ్య జాగ్రత్తలూ అవసరం

- డిఐఒ నాగ ప్రసాద్, పిహెచ్‌సి డాక్టర్ అఫ్రోజ్ జహాన్

ప్రజాశక్తి - చిప్పగిరి

చదువుపై ఎంత ఏకాగ్రత ఉన్నప్పటికీ ఆరోగ్యంపై కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవాలని డిఐఒ నాగ ప్రసాద్, పిహెచ్‌సి డాక్టర్ అఫ్రోజ్ జహాన్ బాలికలకు సూచించారు. సోమవారం చిప్పగిరి పిహెచ్‌సిని డిఐఒ నాగప్రసాద్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులను, బాలింతలను ఆస్పత్రి పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం చిప్పగిరిలోని కెజిబివి పాఠశాలలో డాక్టర్ అఫ్రోజ్ జహాన్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా బాలికలకు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇక్కడ చదువుకుంటున్న బాలికలు అందరూ ఎక్కడో మారుమూల గ్రామాల నుంచి వచ్చిన వారేనని తెలిపారు. ఇక్కడ ఇంట్లో మాదిరి తగిన ఏర్పాట్లు లేకపోయినా చదువుకోడానికి వచ్చామని తెలుసుకొని చదువులో అన్ని మెళకువలు పాటిస్తూ మంచి ఉత్తీర్ణతతో విజయం సాధించాలన్నారు. కొంతమంది బాలికలు ఆరోగ్యం బాగా లేకున్నా సర్దుకుపోతుంటారని, ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. దగ్గరలో ఉన్న పిహెచ్‌సికి వెళ్లి ఆరోగ్యంపై ఏ సందేహం ఉన్నా వైద్యులకు చూపించుకునే అలవాటు చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు విమల, పద్మావతి, ఎఎన్ఎం సరళ పాల్గొన్నారు. అలాగే మండలంలోని నేమకల్లు గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాల్లో ఆలూరు సిడిపిఒ శశికళ తనిఖీలు చేపట్టారు. ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్, గ్రోత్, శ్యామ్యం పిల్లలు, బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లల ఎత్తు, బరువు గురించి రికార్డులను తనిఖీ చేసి వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు చూసిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు నులిపురుగు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని అవగాహన కల్పించి, పిల్లలకు మాత్రలు వేయించారు. ఎఎన్ఎం సువర్ణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రెడ్డి శేఖర్, అంగన్వాడీ టీచర్లు బాల రంగమ్మ, వన్నూరమ్మ, పార్వతమ్మ, ఆశా కార్యకర్తలు రాధమ్మ, కవిత, ఈరమ్మ పాల్గొన్నారు. **ఆస్పరి**లోని అంగన్వాడీ-3, 5 కేంద్రాలు, జడ్‌పిహెచ్ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి అవగాహన కల్పించారు. ఎంపిడిఒ గీతా వాణి, సిడిపిఒ మద్దమ్మ మాట్లాడారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ శివ లింగమ్మ, హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్లు రామాంజినమ్మ, వసంతకుమారి, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఎఎన్ఎంలు ముంతాజ్ బేగం, రాధమ్మ, పద్మావతి, అంగన్వాడీ టీచర్లు రసులా బేగం, లతా పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుక్సాన, సర్పంచి హైమావతి, ప్రధానోపాధ్యాయులు బతకన్న, ఎంపిహెచ్ఇఒలు హనుమంతు, పరమేష్, భారతి, ప్రమీల పాల్గొన్నారు.

చిప్పగిరిలో సూచనలిస్తున్న నాగప్రసాద్, అఫ్రోజ్ జహాన్

ఆస్పరిలో మాత్రలు వేస్తున్న ఎంపిడిఒ గీతా వాణి

గోనెగండ్లలో మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో ప్రైమ్ మినిస్టర్ రైసింగ్ ఆఫ్ స్కూల్స్, సెంట్రల్ స్కీం ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి, ఉపాధి హామీ చట్టం ద్వారా విడుదలైన నిధులతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దతుంబలంలో కూటమి నాయకులంతా ఐక్యంగా గ్రామంలోని సమస్యలను తెలుసుకుని సిసి రోడ్డు, డ్రెయినేజీ, వీధి దీపాలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు అందించడం ధ్యేయంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి ఏ సహకారం కావాలన్నా ఎమ్మెల్యేగా తాను ముందుంటానని, వారికి అన్ని రకాలుగా తోడుంటానని చెప్పారు. పెద్దతుంబలం గ్రామంలో ఇక వైసిపి ఆటలు సాగవని, వైసిపి కార్యకర్తలు తమ దౌర్జన్యాలు ఆపాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొనసాగుతోందని, అభివృద్ధి పనులకు వైసిపి అడ్డు వస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యూనిక్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరి : ఎడిఎ

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రభుత్వ పథకాలు పొందేందుకు ప్రతి రైతూ యూనిక్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని పత్తికొండ ఎడిఎ విజయ మోహన్, దేవనకొండ ఎఒ సురేష్ బాబు తెలిపారు. సోమవారం మండలంలోని నెల్లిబండ రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో దాదాపు 23 వేల మంది రైతులు ఉన్నారని, ఈనెలాఖరులోపు ప్రతి రైతూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే భూ ఆధారిత పథకాలైన పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సహాయం తదితర పథకాలు పొందే అవకాశం కోల్పోతారని చెప్పారు. విహెచ్ఎ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

AGRICULTURAL MARKET COMMITTEE, KURNOOL.

Roc.No. 112/2022 — **e-Auction Notice** — dt: 10.02.2025

Open auctions were invited for vacant Shops for allotting on monthly rental basis through auction id No. 24957 in www.konugolu.ap.gov.in

S.No.	Auction Start Date & Time	Auction Close Date & Time
1.	14.02.2025, 1.00 P.M	17.02.2025, 4.00 P.M

For further details visit Agricultural Market Committee, Kurnool during the office hours on all working days.

Sd/- C.Ramanjaneyulu, Person In Charge
Sd/- R. Jayalakshmi, Selection Grade Secretary

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE, (JUNIOR DIVISION), ADONI.
I.A NO: 275/2023 IN O.S NO: 220/2022

BETWEEN:
M.S. Zubeda Begum. ....Plaintiff / Petitoner
AND
Syed Anwar Basha. ...Respondent / Defendant.

NOTICE

To:
Syed Anwar Basha, S/o Late Syed Hassan Sab, Muslim, Aged about 35 years. R/o H.no: 1/459/1, Bharpet, Adoni, Kurnool Dist.

Whereas the above named plaintiff Petitioner has filed above final decree petition for recovery of mortgage amount due from you. This Hon'ble Court was pleased permit the plaintiff Petitioner to serve notice to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 04/03/2025 at 10:30 AM either in person or through your Advocate and file your objections, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Plaintiff / Petitoner

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF KURNOOL AT ADONI.
A.S. 73 OF 2023

Between:-
1. P.S.Srinivasa Raju and others. ...Appellants
Versus
1. Yankamma (died by LRs) and others. ...Respondents

Notice

To,
Respondent No.2 and 4
2. Venugopal Raju s/o Late Shyama Sunder Raju, Hindu, aged about 36 years., R/o Kosigi Village and Mandal.
4. Ravichandra Raju s/o Late Shyama Sunder Raju, Hindu, aged about 29 years., R/o Kosigi Village and Mandal. ...Defendants

Sir,

Appellants have filed the above appeal against decree and judgment in O.S.311/2010 on the file of Senior civil Judge court, Adoni in respect of suit schedule property. Take notice that honorable court has ordered substitute service of summons to you. You have to appear before the above mentioned court on 12.2.2025 at 10.30 am, either personally or through your advocate and file objections if any. Otherwise the appeal will be decided in your absence.

C.Giridhar,
Advocate for appellants,
Adoni.

మహారాజ శ్రీ కర్నూలు 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.V.O.P No. 194/2024

వై.వనజాదేవి. ...అర్జీదారు

-వర్సెస్-

బండికే.మల్లికార్జున మరియు ఇతరులు. ...రెస్పాండెంట్లు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

బి.మల్లికార్జున తండ్రి బి.మల్లయ్య,
ఓనర్ ఆఫ్ లారి బెరింగ్ నెం.ఎ.పి.నెం.23వై 5496,
ఇంటి.నెం.76-111-23-2, బృందావన్ నగర్,
కర్నూలు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు M.V.O.P లో అర్జీలో అర్జీదారుకు రోడ్డు ప్రమాదంలో జరిగిన గాయాలకు నష్టపరిహారం రూ.30,00,000/- ఇందుపైన వడ్డీ కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ రెస్పాండెంట్లు అయిన మీపైన అర్జీదాఖలు చేసినారు. ఇందులో మొదటి రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 06-3-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది: 06-3-2025

జి. క్రిష్ణరెడ్డి,
యం. గౌరిచిన్నమ్మ,
అర్జీదారు పరం అడ్వకేట్లు,
కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE SECOND ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
I.A 118/2024 IN AS. NO: 29/2013

Between
S. Zabeera Bee. Died by Lr's and others. ...Appellants
And
S.Mohammed Ibrahim, Died by Lt's and others ...Respondenta

NOTICE

To:
Maktum Beelo Luth and Wio Avub, Muslim aged about 30 years. Housewife, Rio Near Old ACTO offior, Bharpet, Adoni. Kurnool Dist. Ph.No.8762397545,

Whereas the above named Appellant has filed above suit for partition against You. This Hon'ble Court was pleased permit the appellant to serve notice to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 04-03-2025 at 10:30 AM either in person or through your Advocate and file your objections, failing which the matter will be decided in your absence.

L.K Jeevan Singh, B.E.LL.B
Advocate for Plaintiff
Adoni

IN THE COURT OF THE VI TH ADDL. DISTRICT JUDGE : KURNOOL
I.A.No.49/2024 in O.S.No.16/2024

Madireddy Prathap Reddy and others ...Plaintiffs/Petitioners
-Vs-
Madireddy Purandhar Reddy and others ...Defendants/Respondents

NOTICE TO R2 & R4 UNDER ORDRE 39 RULE 1 & 2 C.P.C

R 2). Madireddy Prakash Reddy, S/o Madi Reddy Purandhar Reddy, Shop.No.7, Radhika Book Centre,Municipal Shopping Complex, Maddur Nagar, Kurnool. Presently Residing at H.No.16B, Maruthi Homes, Near Heart & Brain Hospital, Joharapuram Road, Kurnool.
R 4). Madireddy Praneeth Reddy, S/o Madireddy Ravi Kumar Reddy, Shop.No.5, Radhika medical store, Municipal Shopping Complex, Maddur Nagar, Kurnool. Presently R/o Flat No.303,Third Floor, Shiva Nivas Apartment, Vijaya Hospital Back side, Revenue colony, Near C-Camp, Kurnool.

Where the plaintiffs/Petitioners filled the above suit for declaration & title of 2nd plaintiff over the Plaint B-Schedule properties and C-Schedule Properties of the 3 rd Plaintiff in C-Schedule properties and filled the above petition for grant ad-interim injunction an against respondents from alienating or encumbering plain B and C-Schedule Properties. Mentioned in the plaint. you the respondent 2 & 4 are hear by directed to appear be for the Court on 13-3-2025 at 10.30 A.m. and to filed your objections if any. Other wise you will deemed set ex parte.

Schedule already mention in suit summons.

"By Order of the Court"

A.Rama Subba Reddy,
A. Prabhakar Reddy,
Plaintiffs/petitioners
Advocates for Petitioners,
Kurnool

IN THE COURT OF THE VI TH ADDL. DISTRICT JUDGE : KURNOOL
O.S.No.16/2024

Madireddy Prathap Reddy and others. ...Plaintiffs
-Vs-
Madireddy Purandhar Reddy and others ...Defendants

SUIT SUMMON TO D2 & D4

D2). Madireddy Prakash Reddy, S/o Madi Reddy Purandhar Reddy, Shop.No.7,Radhika Book Centre,Municipal Shopping Complex, Maddur Nagar, Kurnool.
Presently Residing at H.No.16B, Maruthi Homes, Near Heart & Brain Hospital, Joharapuram Road, Kurnool.
D 4). Madireddy Praneeth Reddy, S/o Madireddy Ravi Kumar Reddy, Shop.No.5,Radhika medical store, Municipal Shopping Complex, Maddur Nagar, Kurnool. Presently R/o Flat No.303,Third Floor, Shiva Nivas Apartment, Vijaya Hospital Back side, Revenue colony, Near C-Camp, Kurnool.

Where the plaintiffs filled the above suit for declaration the title of 2nd plaintiff over the Plaint B-Schedule properties and declare the title of 3 rd Plaintiff over the plaint C-Schedule properties by nullifying schedule deeds bearing No.13790/2023 dated 30-01-2023 and 13789/2023 dated 27-10-2023 (2).Grant consequential injunction from interfering with in any way with peaceful enjoyment and possession of Plaintiff No.2 &3 over plaintiff B & C Schedule Properties (3) and for cost you defendants No.2 &4 are hear by directed to appear be for the Court on 13-3-2025 at 10.30 A.m. and to filed your objections if any. Otherwise you will deemed set ex parte.

SCHEDULE-B

1. The land an extent of Ac.0.45.1/2 cents situated in Sy.No.36/1 of Peddatekur village, Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District, Kurnool bounded as follows :
East : NH-7 Road
West : Katta
North : Land of Third Plaintiff (P Deepika Reddy)
South : Land of Nagaseshulu, Khatoon Bee
Market Value : Rs.13,65,000/-
2. The land an extent of Ac.1.07 cents situated in Sy.No.60 of Peddatekur village,Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District, Kurnool bounded as follows :
East : Land of Third Plaintiff (P Deepika Reddy)
West : Land of Gorantla Madav
North : Land of Boya Mahesh and achemma
South : Bandla Rastha
Market Value : Rs.13,91,000/-
3. The land an extent of Ac.0.96 cents situated in Sy.No.198 of Peddatekur village,Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District, Kurnool bounded as follows :
East : Land of Gopi Reddy Ramachandra Reddy, Chandra Reddy
West : Bandla Rastha
North : Land of Third Plaintiff (P Deepika Reddy)
South : Land of Madiga Yesu, Lakshmanna, Ramanna,Dr.Venkatsetty

SCHEDULE-C

1. The land an extent of Ac.0.45.1/2 cents situated in Sy.No.36/1 of Peddatekur village,Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District,Kurnool bounded as foLlows :
East : NH-7 Road
West : Katta
North : Land of Madireddy Purandhara Reddy, Madireddy Ravikumar Reddy
South : Land of Second Plaintiff (Madireddy Radhika)
Market Value : Rs.13,65,000/-
2. The land an extent of Ac.1.07 cents situated in Sy.No.60 of Peddatekur village,Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District, Kurnool bounded as follows :
East : Land of Madireddy Purandhara Reddy, Madireddy Ravikumar Reddy
West : Land of Second Plaintiff (Madireddy Radhika)
North : Land of Mahesh and achemmaMadireddy Ravikumar Reddy
South : Bandla Rastha
Market Value : Rs.13,91,000/-
3. The land an extent of Ac.0.96 cents situated in Sy.No.198 of Peddatekur village,Kallur mandal,Kurnool District within Kallur Sub-Registration and Kurnool Registration District, Kurnool bounded as follows :
East : Land of Gopi Reddy Ramachandra Reddy, Chandra Reddy
West : Bandla Rastha Land of Second Plaintiff (Madireddy Radhika)
North : Land of Madireddy Purandhara Reddy, Madireddy Ravikumar Reddy
South : Land of Second Plaintiff (Madireddy Radhika)
Market Value : Rs.12,48,000/-

By Order of The Court

A.Rama Subba Reddy,
A.Prabhakar Reddy,
Advocate for Plaintiffs,
Kurnool